





దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 164 మంగళవారం 17-06-2025 ఎడిటర్ : వేములు అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

- 70 లక్షల మంది ఖాతాల్లో రైతు భరోసా సొమ్ములు
- ఏడాదిన్నరలో రైతుల కోసం లక్ష కోట్లు వెచ్చించాం
- సన్నవడ్ల సాగుతోనే పేదలకు సన్నబియ్యం
- అన్నదాతలు అంబానీ, అదానీలతో పోటీపడాలి
- రాయితీపై వ్యవసాయ పనిముట్లు అందిస్తాం
- బీఆర్ఎస్ పదేళ్లలో వందేళ్ల ఆర్థిక విధ్వంసం
- కొత్తగా వచ్చినోడికి కొంత టైం ఇద్దామని లేదు
- ఏం జరిగినా ప్రతిపక్షానికి పైశాచిక ఆనందమే
- వాళ్లు రోడ్లపై దొర్లినా పదేళ్లు మేమే ఉంటాం
- రైతువేదికల ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి
- వానాకాలం 'రైతుభరోసా'ను ప్రారంభించిన సీఎం

# 9 రోజుల్లో 9 వేల కోట్లు!

**హైదరాబాద్, జూన్ 16:** రాష్ట్రంలోని రైతులకు ఏకకాలంలో రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. వానాకాలం సీజన్‌లో పంటలకు పెట్టుబడి ఖర్చుల కోసం అన్నదాతలు ఎవరి దగ్గరా చేయిచాచి, అప్పు అడగకుండా చూడాలన్నదే తమ ఉద్దేశమని తెలిపారు. అందుకే రైతు భరోసాను ఏకకాలంలో అమలు చేయాలని నిర్ణయించామన్నారు. సోమవారం నుంచి రాబోయే 9 రోజుల్లో రూ.9 వేల కోట్లను రైతుల ఖాతాలకు బదిలీ చేస్తామని రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా 70,11,184 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున 1.49 కోట్ల ఎకరాలకు రైతు భరోసా చెల్లిస్తామని చెప్పారు. ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధ్యక్షతన సోమవారం నిర్వహించిన రైతువేదికల ప్రారంభోత్సవ కార్యక్రమంలో రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని 566 రైతువేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ సౌకర్యం ఉంది. మరో 1,034 రైతువేదికల్లో వీసీ సౌకర్యం కల్పించే కార్యక్రమాన్ని సీఎం ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1,600 రైతువేదికల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్షప్రసారం చేశారు. ఇదే వేదిక నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వానాకాలం రైతుభరోసా నగదు బదిలీ కార్యక్రమాన్ని మీట నొక్కి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన పెట్టుబడి సాయం, కనీస మద్దతు ధర, బోనస్, రైతుబీమా అన్నీ కలిపి ఇప్పటి వరకు 18 నెలల్లోనే ఈ ప్రభుత్వం రైతుల కోసం రూ.1,01,728 కోట్లు ఖర్చు పెట్టిందని చెప్పారు. గత ప్రభుత్వంలోని పెద్దలు ప్రాజెక్టుల పేరుతో లక్ష కోట్లు దోచుకుంటే.. ఈ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే లక్ష కోట్లు రైతులకు పంచిపెట్టిందని తెలిపారు. పదేళ్లలో వందేళ్ల విధ్వంసం జరిగిందని, ఆర్థిక విధ్వంసాన్ని సరిచేయడానికి రోజుకు 18 గంటలు పనిచేస్తున్నామని రేవంత్‌రెడ్డి చెప్పారు. రాజకీయాల్లోకి ఎవరొచ్చినా రైతుల అండదండలు లేకుంటే ఏమీ చేయలేరన్నారు. వార్డు సభ్యుడు, సర్పంచి, ఎంపీటీసీ, జడ్పీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ, చివరకు ముఖ్యమంత్రి కావాలన్నా రైతుల ఆశీర్వాదం ఉంటేనే సాధ్యపడుతుందని రేవంత్‌రెడ్డి అన్నారు. అప్పుడే పది కాలాలపాటు కుర్చీ పదిలంగా ఉంటుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో, గత పదేళ్లలో అధికారంలో ఉండి ఏమీ చేయనివారు ఇప్పుడు వీధి నాటకాలు ఆడుతూ విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పదేళ్ల పాలనలో ప్రజల నెత్తిమీద అప్పు, రైతుల చేతిలో చిప్ప పెట్టడం తప్ప చేసిందేమీ లేదని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ, ఉద్యోగులకు పదవీ విరమణ సొమ్ము, మొదటి తారీఖున వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లోకి రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఆరోపించారు. రెండుసార్లు అధికారంలోకి వచ్చి రాష్ట్రాన్ని దోచుకున్నారని దుయ్యబట్టారు. 2018 నుంచి 2023 వరకు రూ.11,500 కోట్ల రుణమాఫీ చేస్తే.. రూ.8,500 కోట్లు వడ్డీలకే పోయిందని, కేవలం రూ.3 వేల కోట్లు మాత్రమే రుణమాఫీ అయ్యిందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రూ.21 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. వరి వేస్తే ఉరి వేసుకున్నట్లేనని గత ప్రభుత్వం చెప్పిందని.. తమ ప్రభుత్వం మాత్రం కనీస మద్దతు ధరతోపాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇచ్చి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటల్లో డబ్బులు చెల్లిస్తోందని గుర్తుచేశారు. రైతులకు వరి సాగు చేయొద్దని చెప్పి, వాళ్లు మాత్రం ఫాంహౌసలో 150 ఎకరాలు సాగు చేసి క్వింటా రూ.4,200 చొప్పున ధాన్యం అమ్ముకున్నారని తెలిపారు. రైతులు సన్నవడ్లు పండించడంతోనే పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయగలుగుతున్నామని రేవంత్‌రెడ్డి అన్నారు. ఏడాదిలో 2.80 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడంలో, సన్నాలు సాగు చేయడంలో దేశంలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచిందని చెప్పారు. రైతుల కళ్లల్లో ఆనందం చూస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా తనకు ఇంతకంటే సాధించే విజయం ఏమీ లేదని అన్నారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే రోజుల నుంచి ఆత్మగౌరవంతో బతికే రోజులు తీసుకొచ్చామని తెలిపారు. రైతుల పిల్లలు ఉన్నత విద్యలు చదివి ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫఎసలుగా స్థిరపడితే దేశంలో ఎక్కడున్నా సొంత ప్రాంతానికి మేలు చేస్తారని రేవంత్‌రెడ్డి చెప్పారు. బిల్లులు రాలేదని మాజీ సర్పంచులు ఆందోళనలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం అ?ధికారంలోకి రాకముందు చేసిన పనులకు, మంజూరు కాని బిల్లులకు ఇప్పుడు తమను నిందిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంట్రాక్టర్ల బిల్లులు, ఉచిత విద్యుత్తు బకాయిలన్నీ కలిపి రూ.8.29 లక్షల కోట్లు అప్పు చేసి పోయారని తెలిపారు.

# బనకచర్లకు పర్యావరణ అనుమతి ఇవ్వొద్దు

## పోలవరం విస్తరణ గోదావరి ట్రైబ్యునల్ తీర్పునకు విరుద్ధం

## కేంద్రానికి మంత్రి ఉత్తమ్ లేఖ



**హైదరాబాద్, జూన్ 16:** పోలవరం–బనకచర్ల అనుసంధానం కోసం చేపట్టిన ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో పర్యావరణ అనుమతి ఇవ్వరాదని తెలంగాణ ప్రభుత్వం కేంద్రాన్ని తెలంగాణ కోరింది. ఈ మేరకు నీటి పారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్ర యాదవ్‌కు సోమవారం లేఖ రాశారు. మంగళవారం గోదావరి–బనకచర్ల ప్రాజెక్టుకు పర్యావరణ అనుమతికి అవసరమైన విధి విధానాల(టీవోఆర్)పై చర్చించేందుకు కేంద్ర అటవీ పర్యావరణ శాఖ నిపుణుల కమిటీ సమావేశం జరగనుంది. ఈ సమావేశం అజెండాలో పోలవరం–బనకచర్ల (గోదావరి–బనకచర్ల అనుసంధానం) ప్రాజెక్టు ఉండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. 200 టీఎంసీల సామర్థ్యంతో ఏపీ చేపట్టదలిచిన పోలవరం–బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు గోదావరి ట్రిబ్యునల్–1980 తీర్పునకు విరుద్ధమని, ఈ ప్రాజెక్టు చేపట్టే అధికారం ఏపీకి లేదని ఉత్తమ్ తన లేఖలో పేర్కొన్నారు. గోదావరి నదిపై తెలంగాణ హక్కులను కాలరాసేలా ఉన్న ఈ ప్రాజెక్టు ప్రతిపాదనలను పరిశీలించడానికి కూడా వీల్లేదని గతంలో తాము లేఖలు రాయగా.. బచావత్ ట్రిబ్యునల్ తీర్పుకు అనుగుణంగానే వ్యవహరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని ఉత్తమ్ తెలిపారు. వరద నీటి పేరుతో గోదావరి జలాలను అక్రమంగా తరలించడానికి నిర్ణయం తీసుకున్నారని, వరద జలాలపై ఏపీకి హక్కులు లేవని పేర్కొన్నారు. గోదావరిలోనే కాకుండా కృష్ణాలోనూ ట్రిబ్యునల్ తీర్పునకు విరుద్ధంగా ఏపీ నిర్ణయాలు ఉంటున్నాయన్నారు. 'పోలవరంతో ముడిపడిన పర్యావరణ అంశాలను ప్రభావిత రాష్ట్రాలతో సమావేశమై పరిష్కరించాలని 2022 సెప్టెంబరు 6న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. నాలుగుసార్లు సమావేశాలు జరిగినా సమస్య పరిష్కారం కాలేదు. ఈ నేపథ్యంలో కొత్తగా పోలవరం విస్తరణకు అనుమతిపై నిపుణుల మదింపు కమిటీ సమావేశం జరగడం అభ్యంతరకరమ'ని స్పష్టం చేశారు. కాగా, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా కూడా కేంద్ర పర్యావరణ శాఖ కార్యదర్శికి మరో లేఖ రాశారు.

# రాజాసింగ్‌లా సీనియర్ నాయకుడిని కాదు!

## నేను సాధారణ కార్యకర్తనే.. సీనియర్లు మాట్లాడినప్పుడు మేం తప్పకుండా వింటాం

## రాజాసింగ్‌పై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వ్యంగ్యాస్త్రాలు



**హైదరాబాద్,జూన్ 16:** తాను సాధారణ కార్యకర్తనని, ఎమ్మెల్యే రాజాసింగ్ సీనియర్ నాయకుడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సెటైర్ వేశారు. ఇటీవల రాజాసింగ్ బీజేపీలోని కొంతమంది సీనియర్ నాయకులపై తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. పార్టీ నాయకత్వంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి స్పందించారు. రాజాసింగ్‌పై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. "రాజకీయ అనుభవం ఉన్న సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధి మాట్లాడినప్పుడు తప్పకుండా వింటాం. వారి మాటలను గౌరవించి చర్చిస్తాం. వారంతా పార్టీ కోసం త్యాగాలు చేసిన వాళ్లు. మేమంతా సాధారణ కార్యకర్తలం" అని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రజల హక్కులు కాపాడేందుకు సీఎం రేవంత్‌రెడ్డి చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై కేంద్ర జలవనరుల శాఖ మంత్రికి సీఎం లేఖ రాయాలని కోరారు. కేంద్ర జలశక్తి మంత్రితో కలిసి ఏపీ సీఎం చంద్రబాబుతో చర్చలు జరపాలని విజ్ఞప్తి చేశారు. వివాద పరిష్కారం కోసం రెండు రాష్ట్రాల మధ్య చర్చలు జరగాలని, ఇదే తమ వైఖరి అని తెలిపారు.

# వి.అయోధ్యరామయ్య ఉత్తమ జర్నలిస్టుగా జాతీయ అవార్డుకు ఎంపిక

## నిజాలు నిగ్గు తెలుస్తూ, నిర్భయంగా రాయగల సమర్థుడు వి. అయోధ్య రామయ్య

### డబ్ల్యూ జే ఐ రాష్ట్రప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ రావు




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జూన్ 16:** డబ్ల్యూ జే ఐ ఆధ్వర్యంలో ఓయూ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆంధ్ర మహిళా సభ కాలేజీ ఆఫ్ టీచర్స్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా ఓయూ విశ్వవిద్యాలయం హైదరాబాదులో ఉత్తమ జర్నలిస్టులకుజాతీయ అవార్డుల పురస్కార ప్రధాన ఉత్సవ కార్యక్రమం శనివారం 14న నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన మానుకోట, తొలి సమయం దినపత్రిక ఎడిటర్ వి అయోధ్య రామయ్య రాసిన అనేక కథనాలు అక్షరాగ్ని కణాలతో నిజాలను ధైర్యంగా నిగ్గు తేల్చేవిగా ఉంటాయని డబ్ల్యూ జే ఐ ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ అన్నారు. ఫలితంగానే డబ్ల్యూజేఐ ప్రకటించిన ఉత్తమ జాతీయ అవార్డుల్లో చోటు దక్కిందని అన్నారు అదేవిధంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన ఎన్ఎస్‌రావుకు ఉత్తమ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టుగా అవార్డుకు ఎంపిక కావడం విశేషం, తెలంగాణ రాష్ట్రం లోని ఈ ప్రాంత జర్నలిస్టులుగా దక్కిన ఈ పురస్కారంతో భవిష్యత్తులోవారు మరింత ఎత్తుకు ఎదగాలని డబ్ల్యూ జే ఐ అభిప్రాయాలను వ్యక్తం చేసింది.

ప్రింట్ మీడియా, డిజిటల్ మీడియాకు సంబందించి ఇంకొంత మందికి ఉత్త మ అవార్డులు ప్రకటించారు.ఈ అవార్డులు జాతీయ అధ్య క్షులు సంజయ్ ఉపాధ్యాయ సీనియర్ పాత్రికేయు లు వల్లీశ్వర్ విద్యావేత్త మురళి మనోహర్, ప్రొఫెసర్ సుధా కర్, డబ్ల్యూ జే ఐ గౌరవ అధ్యక్షులు కృపాకర్ జీ అధ్యక్షు లు రాణా, ఉపాధ్యక్షులు కరుణాకర్, అనిల్ దేశాయ్, ప్రజాపోరు ఎడిటర్ శ్రీనివాస్ రెడ్డి తదితరుల చేతుల మీదుగా అందజేశారు.



# గుమ్ముడూర్‌లో సబ్ యూనిట్ ఆఫీసర్ తనిఖీ

**జ్వరం అని చెప్పగానే వెంటనే రక్తపూతలు సేకరించాలి , టీ హాబ్ కు పంపించాలి**

**మలేరియా నిర్ధారణ అయితే వెంటనే ట్రీట్ మెంట్ ఇప్పించాలి -సబ్ యూనిట్ ఆఫిసర్ వొడ్డె బోయిన శ్రీనివాస్**



**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 16:** జిల్లా కేంద్రం, మరియు మున్సిపాలిటీ పరిధి గుమ్మడూరు లో సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డీబోయిన శ్రీనివాస్ ప్రత్యక్షంగా ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎవరైనా జ్వరము అనివస్తే వెంటనే రక్తపూతలు సేకరించి టీ షబ్బుకు పంపించాలని ఆదేశాలు ఇచ్చారు. ఒకవేళ మలేరియా నిర్ధారణ అయితే వెంటనే ట్రీట్మెంట్ చేపించాలి అన్నారు అలాగే అపరిశుద్ధ పరిసరాల్లో తిమో పాస్ స్ప్రే చేయించాలన్నారు దాదాపుగా వచ్చిన పేషంట్లకు విధిగా పరీక్షలు నిర్వహించాలన్నారు ఆర్డిటి కిట్స్ ద్వారా మరియు స్లైడ్స్ ద్వారా పరీక్షలు చేయాలని తెలిపారు రిజిస్టర్ రికార్డ్స్ పరిశీలించి పేషెంట్స్ యొక్క పేర్లను పూర్తి అడ్రస్ తో నమోదు చేయాలని కోరారు రెగ్యులర్ గా వచ్చే వారి పేర్లు కూడా నమోదు చేయాలని తెలిపారు ఈ సీజన్లో వచ్చే మలేరియా డెంగ్యూ చికెన్ యూనియన్ అరికట్టాలని ప్రివెంటివ్ మేజర్స్ తీసుకోవాలని కోరారు.. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎ మౌనిక హెల్త్ అసిస్టెంట్ పాక రాజేందర్ ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలు అందజేసిన మంత్రి కొండా సురేఖ

**తొలి సమయం వరంగల్ జూన్ 16**
పేదవారి ఆత్మగౌరవ ప్రతిక సొంత ఇల్లు అని, వారి కలలను సాకారం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ అన్నారు.సోమవారం వరంగల్ నగరంలోని ఓ సిటీ లోని మంత్రి క్యాంప్ కార్యాలయ ఆవరణలో వరంగల్ తూర్పు నియోజకవర్గం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఉత్తర్వుల జారీ చేసే కార్యక్రమంలో మంత్రి శ్రీమతి కొండా సురేఖ ముఖ్య అతిథిగా హాజరై నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్ , మాజీ ఎమ్మెల్సీ కొండ మురళీధర్ రావులతో కలిసి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో అందిస్తామని పేదవారికి అందజేయలేదని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామ న్నారు. ప్రతి నిరుపేద బిడ్డకు ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు మంజూరు చేస్తూ, ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించు కోవడానికి అవకాశం కల్పించింద న్నారు.గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో కోట్ల రూపాయలు వెచ్చించి 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతున్నదని తెలిపారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధికి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని తెలిపారు.వరంగల్ తూర్పు నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా అందులో 1659 ఇందిరమ్మ ఇళ్ల ఉత్తర్వుల పత్రాలను లబ్ధిదారులకు ఈరోజు అందజేయడం జరిగిందన్నారు. మిగిలిన అర్హులైన లబ్ధిదారులకు వెరిఫికేషన్ పూర్తయిన వెంటనే మంజూరు పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు.అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకొని గృహ ప్రవేశానికి ఆహ్వానించాలని మంత్రి కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. అన్ని రంగాల్లో వరంగల్ తూర్పు నియోజకవర్గం ముందుకెళు తున్నామని, పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారునగరంలో స్లమ్ ప్రాంతాల్లో గుడిసెలు నివసిస్తున్న వారికి పట్టాలు ఇవ్వాలని ఇంచార్జ్ మంత్రిని కోరగా, లేఅవుట్ ప్రతిపాదన సిద్ధం చేయాలని కలెక్టర్లకు ఆదేశించారని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణ కలలను సాకారం చేసి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షా అని అన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారని, వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని,అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి సంక్షేమాన్ని జోడు గుర్రాల ముందుకు తీసుకెళుతున్నారని తెలిపారు.

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులకు పారదర్శకంగా ఇల్లు మంజూరు చేస్తామని, పథకం అమలులో ఎటువంటి అవినీతికి తావు లేకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటున్నదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ ఇల్లు నిర్మించుకోవాలని,విడతల వారీగా మూడు విడతల్లో లబ్ధిదారుని ఖాతాలో నేరుగా 5 లక్షల రూపాయలు జమ అవుతాయని తెలిపారు.నిర్మాణానికి అవసరమైన ఇసుకను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు.



లబ్ధిదారుల కేవలం రవాణా చార్జీలు మాత్రమే భరించాల్సి ఉంటుందన్నారు. ఇది నిర్మాణ వ్యయాన్ని గణనీయంగా తగ్గిస్తూ ఉందని, తద్వారా ఆర్థిక భారం తగ్గుతుందన్నారు.ంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు వరంగల్ నగరంలో స్లం ఏరియాస్ లో ఉన్న గుడిసె వాసులకు ఇండ్ల పట్టాల మంజూరు నేపథ్యంలో లేఅవుట్ చేసే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనలను పాటిస్తూ లబ్ధిదారులు త్వరగా గృహాలను నిర్మించుకోవాలని సూచించారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలో ప్రతి పేదవానికి ఇల్లు మంజూరయ్యేలా కృషి చేస్తామన్నారు. వరంగల్ పట్టణంలో లెనిన్ నగర్, బి ఆర్ నగర్ తదితర స్లమ్ ఏరియాలలో గుడిసెలలో నివసిస్తున్న పేదవారికి పట్టాలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వులు స్వీకరించిన లబ్ధిదారులు వచ్చే పది రోజుల్లోగా ఇండ్ల నిర్మాణాలకు గ్రౌండింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి కార్పొరేటర్లు వస్కుల బాబు సోమిశెట్టి ప్రవీణ్ పల్లం పద్మ ముష్కమల్ల అరుణ చింతాకుల అనిల్ కుమార్ భోగి సువర్ణ పోశాల పద్మ కావేటి కవిత బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్ గుండు చందన పూర్ణ చందర్ ఓని స్వర్ణ లత ఫుర్కాన్ బాల్నే సురేష్ బస్వరాజు కుమార స్వామి సురేష్ జోషి ఇందిరమ్మ ఇళ్ల జిల్లా నోడల్ అధికారి రామీ రెడ్డి, పిడి హౌజింగ్ గణపతి, డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఆర్ డి ఓ సత్య పాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**తొలి సమయం వరంగల్ జూన్ 16**
సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అర్జీలను స్వీకరించిన కలెక్టర్, జిల్లా అధికారులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు సత్వర పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ ఆదేశించారు.సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన అర్జీలను జిల్లా కలెక్టర్ స్వీకరించారు.ప్రజలు అందించిన అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ, గృహ నిర్మాణ, భూ రికార్డులు సర్వే, విద్యుత్, మున్సిపల్, విద్య, పోలీస్, సాగునీటిపారుదల, ఆర్ అండ్ బి, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, కుడా, ఉపాధి కల్పన, వ్యవసాయ శాఖ, మైన్స్, కోశాధికారి, తదితర శాఖలకు సంబంధించి 145 అర్జీలను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కె. నారాయణ, సిపిఓ సత్యనారాయణ రెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ బంధు శతవర్ధంతిని ఘనంగా నిర్వహించిన నేతాజీ సేవా సమితి




**తొలి సమయం మహబూబాబాద్ జూన్ 16 :** సోమవారం 16 జూన్ 2025నస్వాతంత్ర్య సమరయోధులు, దేశ బంధు చిత్తరంజన్ దాస్ గారి శతవర్ధంతిని మానుకోటలో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సమితి వ్యవస్థాపకుడు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ స్వతంత్ర్య భారత చరిత్రలో చిరస్మరణీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ గారు, అంత గొప్ప యుగ పురుషుడిని తయారుచేసిన వ్యక్తి చిత్తరంజన్ దాస్ గారు, స్వాతంత్ర్యం రాకముందు బెంగాల్లో మొట్టమొదటిసారిగా విదేశీ వస్తు బహిష్కరణ స్వదేశీ ఖాదీ కట్టి ప్రజలను ఉత్తేజితులను చేసుట కొరకై ఫార్వార్డ్ ను పత్రికను స్థాపించి, ఒక పత్రిక విలేకరుగా, ఒక న్యాయవాదిగా, ఒక సంఘసంస్కర్తగా, కలకత్తా మొదటి మేయర్ గా మరియు రాజకీయవేత్తగా స్వరాజ్ పార్టీని స్థాపించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అటువంటి వ్యక్తిని మనం ఎల్లప్పుడూ గుర్తు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో నేతాజీ సేవా సమితి ఆర్గనైజింగ్ కన్వీనర్ సామ శ్రీనివాస్, శ్రీరంగం శోభన్ బాబు, కృష్ణ , మాస్టర్ అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాతో నాకెంతో ప్రత్యేక అనుబంధం

**సంగారెడ్డి కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న ప్రావీణ్య**

**హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం**




**తొలి సమయం వరంగల్ జూన్ 16**
హనుమకొండ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా పని చేసిన ఈ ప్రాంతం తనకేంతో ప్రత్యేకమని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య అన్నారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ గా పనిచేసి సంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా బదిలీపై వెళ్తున్న పి.ప్రావీణ్య ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ తాను పుట్టి పెరిగిన బెంగళూరు తర్వాత ఎక్కువ కాలం ఉన్న ప్రాంతం ఇదేనని పేర్కొన్నారు. జీవితంలో ఈ ప్రాంతాన్ని ఎప్పుడు గుర్తుపెట్టుకుంటానని అన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా అందరి సహకారంతో సమన్వయంతో పనిచేయడం పట్ల జిల్లాతో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో అమలు చేసేందుకు క్రమం తప్పకుండా అధికారులతో సమావేశాలను నిర్వహించడం జరిగింద న్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండడంతో తరచుగా తహసీల్దార్లు, ఎంపీడీవోలతో ఎక్కువ సమావేశాలు నిర్వహించా మన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు అన్ని విజయవంతంగా అమలు చేయడంలో అధికారులు, ఉద్యోగులు ఎంతో సహకరించారని పేర్కొన్నారు. అన్ని కార్యక్రమాలు, సమావేశాలు అధికారులు, ఉద్యోగులతో విజయవంతంగా నిర్వహిం చామన్నారు. ప్రభుత్వ పథకాలను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంలో అందరి సహకారం ఉందన్నారు. తన దృష్టికి ఏ విషయం వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేదన్నారు. మున్సిపల్ కమిషనర్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా దీర్ఘకాలం పనిచేసిన ఈ ప్రాంతాన్ని జీవితంలో ఎప్పుడు గుర్తుపెట్టుకుం టానని అన్నారు. ఎక్కడ ఉన్నా తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. పరిపాలనలో జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజా ప్రతినిధులు, నాయకులకు పేరుపేరునా ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజలు, అధికారులు, ఉద్యోగులు అభిమానాన్ని చూరగొనేలా పరిపాలన సాగించారని పేర్కొన్నారు. కలెక్టర్ ప్రావీణ్య తన పేరుకు తగ్గట్టుగానే పరిపాలన దక్షత ఉందన్నారు. వివిధ ఎన్నికల నిర్వహణను విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని కార్యక్రమాలు సాఫీగా సాగే విధంగా జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వర్తించారని పేర్కొన్నారు. జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో విజయవంతంగా నిర్వర్తించారని తెలిపారు. అన్ని వర్గాలు ప్రజలు, డిపార్ట్మెంట్ లతో కలిసి పనిచేసి జిల్లాను అగ్రపథంలో నడిపించారని అన్నారు. భావి సర్వీస్ లోనూ ఉన్నత స్థాయికి చెరుకోవాలని ఆకాంక్షించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్ మాట్లాడుతూ కలెక్టర్ గా జిల్లాలో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను విజయవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేశారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గా జిల్లాను అభివృద్ధి, సంక్షేమంలో అగ్రపథంలో నిలిపేందుకు కలెక్టర్ ప్రావీణ్య ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఆయా శాఖలను, అధికారులు, ఉద్యోగులను ముందుకు నడిపించారని అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, కుడా వైస్ ఛైర్మన్, వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్ గా విశేష సేవలను అందించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ గా ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. భవిష్యత్తు లో ఉన్నత స్థానంలో ఉండాలని ఆకాంక్షించారు .ఆత్మీయ వీడ్కోలు సమావేశం అనంతరం వివిధ శాఖల అధికారులు, టీజీవో, టీఎన్జీవో, వివిధ శాఖల ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గజమాలలు, పూలమాలలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఖజానా అధికారి శ్రీనివాస్ కుమార్, హనుమకొండ, పరకాల ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, టీజీవో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్మోహన్ రావు, టీఎన్జీవో అధ్యక్షుడు ఆకుల రాజేందర్, ఇతర సంఘాల నాయకులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

# పెనగడపలో వైట్ టీ షర్ట్ అవేర్నెస్ కార్యక్రమం

## పాఠశాలలో మొక్కలు నాటిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16**
కొత్తగూడెం యూత్ కాంగ్రెస్ వైట్ టీ షర్ట్ ఉద్యమంలో భాగంగాభద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం పెనగడప జెడ్పి పాఠశాల, ఉన్నత పాఠశాలను సందర్శించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్ పాఠశాలలో కావాల్సిన సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలతో ముచ్చటించిన అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాహుల్ గాంధీ ఇచ్చిన పిలుపు మేరకు మీరు దేశంలో పెరుగుతున్న సామాజిక, ఆర్థిక పరమైన అసమానతలను వ్యతిరేకిస్తు దేశ ప్రజలంతా ఒక్కటే అనే నినాదంతో సామాజిక సమానత్వం కోసం పోరాడి, అన్ని రకాల వివక్షలను తిరస్కరిస్తు మేమంతా ఒక్కటే అనే నినాదంతో తెల్లటి టీ-షర్టులు ధరించి ఉద్యమం చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే సమాజంపై స్పష్టమైన అవగాహనా పెంచుకోవాల్సిన అవసరాన్ని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంటజిల్లా జనరల్ సెక్రటరీలు, రామ్మూర్తి, మతిన్, పవన్, ప్రణయ్, చుంచుపల్లి మండల ప్రెసిడెంట్ అంతడుపుల శివకుమార్, మాలోత్ శివనాయక్,శ్రీకాంత్, గాయత్రీ,పాల్గొన్నారు,

## హైదరాబాద్ బహదూర్‌పురాలోని రహమత్‌పురాలో చందులాల్

# బరాదరి కాలనీలో వకీల్ సాబ్ హెయిర్ మిరాకిల్ ట్రీట్‌మెంట్



**తొలి సమయం వరంగల్ జూన్ 16**
ఏ వయసు లో ఉన్నా వారికైనా జుట్టు మొలుస్తుంది అని ఛాలెంజ్ చేస్తున్న సంగతి మీకు తీసుకోవాల్సిన అవసరం ఉంది. హెయిర్ ట్రీట్‌మెంట్ కోసం చాలా మంది హెయిర్ ట్రాన్స్ ప్లాంట్ మరియు అనేక విధాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు మిస్టర్ వకీల్ దీనికి ఒక సమాధానం తెచ్చారు అది ఆయుర్వేదిక్ యునానీ ట్రీట్మెంట్ హైదరాబాద్ బహదూర్ పుర వజీర్ అలీ మజీద్ దగ్గరలో బిగ్బాస్ సెలూన్ లో ప్రారంభించారు. ఈ చికిత్సతో జుట్టు తిరిగి పెరగవచ్చు. ఎటువంటి దుష్ప్రభావాలు లేవు. మరియు ఈ చికిత్స హానికరమైన రసాయనాల కలిగి లేదు మరియు యునాని హేర్ ట్రీట్‌మెంట్ కోసం దీనిని ఉపయోగించడం సురక్షితం అని మిస్టర్ వకీల్ చెప్తున్నారు. అక్కడికి వెళ్లి జుట్టు తిరిగి పెరగడానికి మరియు అలోపేసియా తో బాధపడుతున్న వాళ్లు మళ్లీ జుట్టు రావడానికి ఉత్తమ ఫలితాల కోసం వకీల్‌ను సంప్రదించండి. ఎవరైనా రోగాల వల్ల జుట్టు రాలడం సరైన ఆహారం లేకపోవడం లేదా ఏవైనా జుట్టు సమస్యలు ఉంటే, జుట్టు రాలడానికి అనేక కారణాలు ఉన్నాయి ఈరోజులలో మంచి పౌష్టిక ఆహారం లేకుండా మరియు ఫాస్ట్ ఫుడ్స్ జంక్ ఫుడ్స్ మైదా లాంటివి చాలావరకు ఉపయోగిస్తున్నారు అందువల్ల చాలా మందికి హెయిర్ లాస్ అయ్యే చాన్సులు బాగా పెరగడం అయింది గత కాలంలో కూడా అనేక రోగాలతో కొంతమందికి జుట్టు రాలడం వంటి సమస్యలు ఉండేవి. గతంలో వారి తాతగారు మరియు అయినా తండ్రి ఉపయోగించిన యునాని మెడిసిన్ ద్వారా జుట్టు పెరగవచ్చు. జాడిబుటి యునాని మెడిసిన్ ఉపయోగించి ప్రజలకు మంచి జుట్టు ఫలితాన్ని ఇవ్వాలని ఆయన సవాలు చేస్తున్నారు. కాబట్టి మీరు ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను సందర్శించవచ్చు. %ఎతీ.ఋఎవవశ్రీ%బి రెండు రోజుల క్యాంప్ హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ సమీపంలోని చందులాల్ బరాదరి గ్రౌండ్‌లో కూడా పూర్తయింది. ప్రజలలో ఒకేసారి లేదా కొంతమందికి రెండు లేదా మూడు సార్లు విజిట్లో ఫలితాలు వస్తున్నాయి. మీరు చందులాల్ బరాదరిలోని బిగ్ బాస్ సెలూన్‌లో ఆయనను సంప్రదించవచ్చు. ఆల్ సాఫా డైరీ మిల్క్ మరియు ఐస్ క్రీం పార్లర్ పక్కన ఉన్న బహదూర్ పుర బిగ్బాస్ సెలూన్ లో సంప్రదించవచ్చు మరియు యునానీ ఔషధం ద్వారా కోల్పోయిన జుట్టును తిరిగి పొందడం కోసం ఈ శిబిరంలో అతను తన కార్మికులకు,తన పిల్లలకు మరియు అతని కుటుంబానికి జీవనోపాధి కోసం రెండు వందల రూపాయలు వసూలు చేస్తున్నాడు. హైదరాబాద్ మరియు వరంగల్ మరియు తెలంగాణ జిల్లాల నుండి చాలా మంది ప్రజలు జుట్టు పెరుగుదల కోసం అక్కడకు వస్తున్నారు. బిగ్ బాస్ సెలూన్‌లో అతనికి ఎటువంటి రుసుము లేకుండా కస్టమర్‌కు ఉచితంగా చికిత్స ప్రారంభించబడింది. కస్టమర్లు అతని చికిత్సతో సంతృప్తి చెందారు. అయినా చికిత్స ద్వారా చాలా మంది జుట్టు తిరిగి పొందారు. కాబట్టి అక్కడ జుట్టు తిరిగి పెరగాల నుకునే వారు అతని సెలూన్‌ను సందర్శించవచ్చు లేదా అతనిని ఫోన్‌లో సంప్రదించవచ్చు. జుట్టు పెరుగుదల కోసం అతని సెలూన్‌ను సందర్శించవచ్చు. అతను ఢిల్లీకి చెందినవాడు. 12 సంవత్సరాల నుండి హైదరాబాద్‌లో హెయిర్ సెలూన్‌లో ఉన్నాడు. అతను అలోపేసియా మరియు ఇతర జుట్టు సమస్యలకు హెయిర్ ట్రీట్‌మెంట్ మెడిసిన్ ఉపయోగించాడు. కస్టమర్ల నుండి ఉత్తమ ప్రశంసలు అందుకున్నాడు. తలపై వెంట్రుకలు లేకుండా సంతృప్తి చెందని వారికి హెయిర్ ట్రీట్‌మెంట్ ఇవ్వడం ప్రారంభించాడు. అతనికి ఆయుర్వేద యునాని ఫార్ములా ఉంది. అతను అనేక విధాలుగా జుట్టు పెరుగుదల సమస్యలకు చాలా బాధపడుతున్న వ్యక్తులకు చికిత్స ఇవ్వడం ప్రారంభించాడు. అతను సల్మాన్ హెయిర్ సెలూన్ మాండోలి ఢిల్లీ బంధువు. అతను బాధపడుతున్న కస్టమర్‌ను నయం చేయడానికి కూడా ప్రసిద్ధి చెందాడు. సల్మాన్ మండోలి జుట్టు రాలడం సమస్య ఉన్న వాళ్లకు అతను ఒక్కొక్కరికి 1500 వసూలు చేస్తున్నాడు కానీ వకీలు ఎక్కువ వసూలు చేయడం లేదు మరియు అతను నిజాయితీగా టోకెన్ సిస్టంతో రెండు వందల రూపాయలు మాత్రమే వసూలు చేస్తున్నాడు. కాలుష్యం వల్ల మరియు అనేక కారణాల వల్ల జుట్టు రాలడంతో జనాలు బాధపడుతున్నారు మరియు వేల రూపాయలు ఖర్చు చేస్తున్నారు తిరిగి జుట్టు పొందాలని చాలావరకు హెయిర్ ఆయిల్స్ మరియు ట్రాన్స్ ప్లాంట్ కూడా చేయించుకుంటున్నారు అలాంటి వాళ్లకు అన్ని వేల రూపాయలు లక్షల రూపాయలు ఖర్చు చేసినా కూడా ఫలితం రాలేదు కాబట్టి చాలా మంది బాధపడుతున్న అతను ఉత్తమ ఫలితం కోసం హైదరాబాద్‌కు ఇక్కడికి రావాలని ప్రజలను అభ్యర్థిస్తున్నాడు. మనీ మరిన్ని వివరాలకు వకీల్ కి సంప్రదించండి 89195 13941 మరియు మీయొక్క హెయిర్ ప్రాబ్లమ్స్ కు చెక్ పెట్టండి.

# అమాయక రైతులను మోసం చేస్తూ

# నకిలీ విత్తనాలను విక్రయించే వారిపై ఉక్కుపాదం మోపాలి

### అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేస్తూ ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి

### నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూన్ 16**
జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ జిల్లా ఎస్పీ కార్యాలయలోని కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీస్ అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ కేసులో 'క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్' ద్వారా నేరస్తులకు శిక్షపడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు . పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు,సిబ్బంది ఎల్లప్పుడూ రోడ్లపై తిరుగుతూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు .గంజాయి వంటి మత్తు పదార్ధాలు, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా హాట్ స్పాట్స్ ను గుర్తించి గంజాయిని రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల ప్రాముఖ్యత గురించి ప్రజలలో అవగాహన కల్పించి తమ తమ నివాస ప్రాంతాల్లో మరియు వ్యాపార సముదాయాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చేయాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీసు శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకుని సొత్తును రికవరీ చేసి భాదితులకు త్వరతగతిన అందేలా చూడాలని తెలిపారు. వర్షాకాలంలో అధిక వర్షాలు సంభవించినపుడు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసే విధంగా ముందస్తుగానే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతూ,ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారి గురించి నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి పట్టుబడిన వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి,భాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి(బ్లాక్ స్పాట్స్) వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను,మణుగూరు డిఎస్పీ రవీందర్ రెడ్డి,డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామి మరియు జిల్లాలోని ఇన్స్పెక్టర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## హనుమకొండలోని హంటర్ రోడ్‌లో అనుమతి లేని నారాయణ పాఠశాల ను సీజ్ చేయడం జరిగింది



**తొలి సమయం వరంగల్ జూన్ 16**
కార్పొరేట్ నారాయణ పాఠశాల అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో అడ్మిషన్స్ మరియు తరగతులు నిర్వహిస్తున్నారని వెళ్లి పాఠశాలలో ఇలాంటి పర్మిషన్ లేవని ఇలాంటి కార్పొరేట్ పాఠశాలలు నగరంలో విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అధికంగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కార్పొరేట్ నారాయణ పాఠశాలను MEO పాఠశాలను సీజ్ చేశారు.

## విద్యని వ్యాపారం చేస్తున్న వాని స్కూల్ యాజమాన్యం

### ఎస్ఎఫ్ఐ బచ్చన్నపేట మండల కార్యదర్శి దండుగల మురళి కృష్ణ




**బచ్చన్నపేట జూన్ 16 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి వాని హైస్కూల్లో విద్యార్థులకు చట్టానికి విరుద్ధంగా స్కూల్ స్టేషనరీ సామాగ్రి ఇష్టానుసారంగా నచ్చిన రేట్లకు బుక్స్ మరియు డ్రెస్సులు అమ్మకాలు జరగడం జరిగింది సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ఆ యొక్క స్కూల్ స్టేషనరీ సామాగ్రిని సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ స్కూల్ ఆవరణలో ధర్నా చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల కార్యదర్శి దండగల మురళి కృష్ణ మాట్లాడుతూ విద్యకు చట్టాన్ని తుంగలో తొక్కి ఇష్టానుసారంగా ప్రవర్తిస్తున్న వాణి స్కూల్ పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది లేనియెడల మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన హెచ్చరించారు ఇప్పటికైనా మండల ంలోని మండల విద్య అధికారి స్పందించి ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల్, శ్రీధర్, రాకేష్, రవితేజ, సతీష్, కార్తీక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి తోనే దేశం రాష్ట్రాల అభివృద్ధి

### రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్



**బచ్చన్నపేట జూన్ 16 తొలి సమయం న్యూస్**
బచ్చన్నపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు బంగారు మహేష్ గారి అధ్యక్షతన నరేంద్ర మోడీ గారి 11 సంవత్సరాల, సుపరిపాలన, సేవ, పేద సంక్షేమం కోసం తీసుకు వస్తున్న పథకాల గురించి మండల స్థాయి సంకల్ప సభ నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ గారు హాజరు కావడం జరిగింది వారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ నరేంద్ర మోడీ గారి ఆధ్వర్యంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో పోటీ పడుతుందని అన్నారు. నరేంద్ర మోడీ గారు 11 సంవత్సరాలలో మన దేశాన్ని ఎంతో అభివృద్ధి చేశారని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రతి పథకం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని ఆయన అన్నారు. అలాగే ప్రతి కార్యకర్త నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి తేస్తున్న పథకాలను గడపగడపకు వివరించాలని అన్నారు. మరియు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తొందరలోనే పడిపోతుందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ప్రజలకు అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఏ విధంగా నమ్మడం లేదని అన్నారు. నరేంద్ర మోడీ గారు ఇస్తున్న మూడు నెలల రేషన్ బియ్యం న్ని మేమే ఇస్తున్నట్టు గొప్పలు చెప్పుకున్న ప్రజలు ఈ విషయాన్ని నమ్మడం లేదని అన్నారు. ఇంకా టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు ఎప్పటికీ ఓటు వేయారాని వారు పరిపాలించిన పది సంవత్సరాలలో పేద ప్రజల సొమ్ముతో కోట్ల సంపాదించుకున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి సద్ది సోమిరెడ్డి గారు. మండల ప్రధాన కార్యదర్శిలు గద్దరాజు, మిన్నలపురం జలంధర్, యువ మోర్చా మండల అధ్యక్షులు కక్కర్ల గణేష్, మండల సీనియర్ నాయకులు దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, జూకంటి గణేష్, పరంధాములు, సీతారాములు, తదితరులు మండల జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనస్థాపానికి గుర్త్తై ఫ్యాన్ కు లుంగీ తో ఉరి వేసుకొని ఆత్మహత్య

**తొలి సమయం తొర్రూరు జూన్ 16**



పెద్ద వంగర మండలం అవుతాపురానికి గ్రామానికి చెందిన మహమ్మద్ నజీర్ తండ్రి యాకూబ్ లేట్ వయసు 32 సంవత్సరాలు గత కొద్దికాలంగా మద్యం సేవిస్తున్నాడని భార్య పిల్లలు పని నిమిత్తం హైదరాబాద్ వెళ్లడం జరిగింది నాటినుండి కొన్ని దినములు గడిచిన భార్య రాలేకపోవడంతో పలుమార్లు వెళ్లి రమ్మని అడగగా మద్యం బంద్ చేస్తే నేను తిరిగి ఇంటికి వస్తాను అని చెప్పింది తండ్రి సంవత్సరికం సందర్భంగా వస్తున్న సందర్భంగా ఇంటికి రావాలని అడగగా మద్యం సేవించడం పూర్తిగా బందు పెడితే వస్తానని చెప్పడం జరిగింది అతనికి ఇద్దరు పిల్లలు 12 సంవత్సరాలు 10 సంవత్సరాలు పిల్లలు కలరు సమీనా ఇచ్చిన పిటిషన్ మేరకు స్థానిక పోలీస్ స్టేషన్ పెద్దవంగర ఎస్సై పోస్టుమార్టం చేసి తగిన సమాచారం అందించాలని పిటిషన్లు పేర్కొనడం జరిగింది

## జర్నలిస్ట్ పిల్లలకు ఫీజు రాయితీ కల్పించాలి

### డీఈఓ కు వినతిపత్రం అందజేసిన టీఎస్ జేయూలి



**జనగామ జూన్ 16 తొలి సమయం న్యూస్**

జనగామ జిల్లాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్ట్ పిల్లలకు ప్రైవేట్ స్కూళ్లలో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని టీఎస్ జేయూ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ కోరారు. ఈ మేరకు టీ ఎస్ జే యు జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం డీఈఓ భోజయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ జిల్లాలో పని చేస్తున్న జర్నలిస్టులు చాలా వరకు పేద, మధ్య తరగతికి చెందిన వారే ఉన్నారని వివరించారు. వారి పిల్లల చదువుల కోసం ప్రైవేటు స్కూళ్లలో ఫీజు రాయితీ కల్పించాలని కోరారు. కాగా డీఈఓ సానుకూలంగా స్పందించి ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను త్వరగా అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేయూ ఉపాధ్యక్షుడు గంగిశెట్టి మహేష్ కుమార్, కోశాధికారి కొన్నే ఉపేందర్, కార్యవర్గ సభ్యులు చేల్లోజు నవీన్ కుమార్, ఓంకార్, గన్ను కార్తీక్, ఎండీ అఫ్రోజ్, ప్యాట రాజు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ప్రముఖులతో కలిసి కేటీఆర్‌కి సంఘీభావం తెలిపిన : ఎంపీ రవిచంద్ర



**తొలి సమయం వరంగల్ జూన్ 16**

ఏసీబీ విచారణ అనంతరం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు సోమవారం సాయంత్రం తెలంగాణ భవన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు.విచారణ ముగిసిన తర్వాత కేటీఆర్ తెలంగాణ భవన్ చేరుకున్నప్పుడు బీఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చుతూ, పెద్ద పెట్టున నినాదాలు చేశారు.మొదట మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు,ఆ తర్వాత కేటీఆర్ విలేకరులతో మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర, శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేత సిరికొండ మధుసూదనాచారి,మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, మాజీ ఎంపీ బాల్క సుమన్,మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్,కంచర్ల భూపాల్ రెడ్డి, నన్నపనేని నరేందర్,భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

## విఆర్ ఎస్ యూనియన్ అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ ఆజం జాహి మిల్ కార్మికుడి మృతి పట్ల దిగ్భ్రాంతి



**తొలి సమయం వరంగల్ జూన్ 16**

మరో అజంజాహి మిల్లు కార్మికుడు మృతి ప్రభుత్వాల నిర్లక్ష్యం వలన 2021 అక్టోబర్ 26. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 318 మంది కార్మికులకు ప్రతి కార్మికునికి 200 గజాల ఇంటి స్థలం మిల్లు స్థలంలోనే ఇవ్వాలని తీర్పు కోరిక తీరకుండానే మృతి చెందిన ఖిలా వరంగల్ కు చెందిన కీర్తిశేషులు అడిగొప్పుల వెంకటేశ్వర్లు. ఈరోజు 2025 జూన్ 16 మరణించడం జరిగింది అతనిని ఎం వి ఆర్ ఎస్ యూనియన్ అధ్యక్షులు ఇనుముల శ్రీనివాస్ యూనియన్ నాయకులు గద్దల సంజీవ శ్యామ్ వీరేశం అంకాల పరామర్శించి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి వారి కుటుంబం ధైర్యంగా ఉండాలని కోరనైనది.

## రైతు నేస్తం కార్యక్రమం

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 16**



దంతాలపల్లి రైతు వేదిక ప్రాంగణంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పొన్నూటి బాలాజీ టీం చాలా చురుగ్గా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు కీలకమైన సమాచారం, నూతన పద్ధతులు, మరియు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించబడింది. రైతులతో ముఖాముఖి చర్చ ఆధునిక వ్యవసాయ పద్ధతులపై సూచనలు ప్రభుత్వ సహాయ పథకాల వివరాలు రైతుల అభిప్రాయాలను వినడం ద్వారా భవిష్యత్తు కార్య క్రమాలను మరింత బలోపేతం చేయాలని టీం సంకల్పించుకుంది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు రైతులు పాల్గొన్నారు.

# శాంతినగర్ కాలనీ వాసులను అభినందించిన పోలీసులు




**తొలి సమయం వరంగల్ జూన్ 16**

వరంగల్ నగరంలో దొంగతనాల నివారణకు ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన సదస్సు నిర్వహించారు. వరంగల్ 80 ఫీట్ రోడ్డు, సెకండ్ బ్యాంక్ కాలనీ, శాంతినగర్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించగా ఏసిపి నందిరాం నాయక్, మట్టేవాడ సిఐ గోపి, పోలీస్ సిబ్బంది పాల్గొని దొంగతనాల నివారణ జాగ్రత్తలపై ప్రసంగించారు1) ఇళ్లకు తాళాలు వేసినట్టు బయటకు కనిపించరాదు కనిపించడం వల్ల దొంగలకు ఆహ్వానం పలికినట్టు అవుతుంది 2) మీ యొక్క ఇంటి ముందట న్యూస్ పేపర్స్ కానీ పాల ప్యాకెట్లు గాని మీరు బయటికి వెళ్లినట్టు కనిపించే ఏ సంకేతాలు ఉండరాదు 3), మీరు తాళాలు వేసి బయటకు వెళ్ళినప్పుడు మీరు ఇంట్లో ఉన్నప్పుడు ఎలాంటి వాతావరణ ఉంటుందో అలాంటి వాతావరణమే ఉండే విధంగా చూసుకోవాలి ఇళ్లలో చుట్టుపక్కల లైట్లు వేసుకోవాలి ఇళ్లలో లైట్లు వేసుకోవాలి తాళం వేసినట్లయితే దానికి కట్టను గాని ఏదైనా కప్ కనబడకుండా ఉండాలి మీరు ఊర్లోకి వెళ్ళినప్పుడు గాని బయటకు వెళ్ళినప్పుడు తాళం వేసి వెళ్ళినప్పుడు గాని ఎట్టి పరిస్థితుల్లోనూ విలువైన వస్తువులను ఇంట్లో ఉంచరాదు ఎవరైనా అనుమానితులు మీ ఏరియాలో సంచరించిన పాత వస్తువులు కొనడానికి అన్ని బోల రూపంలో గానీ లేదా పల్లె రూపంలో గానీ వచ్చి అనుమానంగా సంచరించినట్లయితేవెంటనేపోలీసులకు సమాచారం అందించాలి ప్రతి ఒక్కరు కూడా తమ వీధిలో తమ ఇంటి ఎదురుగా విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి స్వామి గారి ఇంట్లో జరిగిన దొంగతనంలో పదివేల సీసీ కెమెరా 10 లక్షలు దొంగతనాన్ని పట్టించింది కావున అందరు గమనించి మీరు పదివేల సీసీ కెమెరా పెట్టించండి పోలీసులు పది లక్షల దొంగతనాలను పట్టిస్తారు ఆడపిల్లలు బయటికి వెళ్ళినప్పుడు ఆభరణాలు ధరించినప్పుడు అనుమానిత వ్యక్తులు కనబడ్డ అప్రమత్తంగా ఉండాలి చున్నీని పూర్తిగా చుట్టుకొని ఉండాలి వీలైనంతవరకు ఎవరినైనా తోడుగా తీసుకొని వెళ్ళాలి నిజంగా చైన్ స్నాచింగ్ జరిగినప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి ముఖ్యంగా చీకటి ప్రాంతంలో సంచరించినప్పుడు ఇంకా మరింతంగా ఉండాలి ప్రజలందరికీ గమనిక తాళం వేసిన ఇళ్లలో విలువైన వస్తువులు పెట్టకండి మీరు బయటకు వెళ్ళినప్పుడు మీ చుట్టుపక్కల వారిని గమనించమని చెప్పండి వీలైతే ఒక వీధికి ఒక వాచ్మెన్ చొప్పున లేదా యువకులు రాత్రి వేళల్లో సంచరించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉన్నట్లయితే లేదా అనుమానితుల సమాచారం అందించి నట్లయితే పోలీసులు వెంటనే మీకు రక్షణగా నిలబడతారు మీ యొక్క భద్రత మా యొక్క బాధ్యత అని ఏసిపి నందిరాం నాయక్ గారు ప్రజల్లో చైతన్యంలో కల్పించినారు ఈ సందర్భంగా పోలీసులు కాలనీవాసుల ను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అంతరాష్ట్ర దొంగలను పట్టించినందుకుగాను సత్కరించారు, శాంతినగర్ లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను సీఐ గోపి, %ూ×%, సాంబయ్య సందర్శించి కాలనీవాసులను అభినందించారు, ఈ సభలో కాలనీ వాసులు అందరూ కలిసి పది లక్షల దొంగతనాన్ని ఛేదించినటువంటి పూర్తి బంగారున ఆభరణాలను అప్పగించినటువంటి అంతరాష్ట్ర దొంగల ముఠాను పట్టుకున్నటువంటి ఎస్సై నవీన్‌పోలీస్ కానిస్టేబుల్ అలీ, హరినాథ్, ప్రణీత్ లను ప్రత్యేకంగా సన్మానించడం జరిగిందిఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బసవరాజ్ కుమారస్వామి, కాలనీ పెద్దలు మారుపాక సుధాకర్ రెడ్డి, వేణు, పొన్నం నాగరాజు, బుచ్చిరెడ్డి, అచ్చ మధు, సురేందర్, హరినాథ్, దామోదర్, రామస్వామి, లక్ష్మీనా రాయణ, సారంగం , ధర్మేంద్ర, ఆడెపు రవీందర్, భయ్యా స్వామి, బుజ్జ ప్రభాకర్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ కగార్ హత్యాకాండను వెంటనే ఆపాలి

### ఇందిరా పార్క్ వద్ద తలపెట్టిన మహాధర్నా - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న

**తొలి సమయం దంతాలపల్లి జూన్ 16**

దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తోరూర్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ 17వ తేదీన ఇందిరా పార్క్ వద్ద జరిగే మహా ధర్నా విజయవంతం కై మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగిస్తున్న హత్యా కాండను వెంటనే ఆపాలని మోడీ ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీతో బేశరత్తుగా శాంతి చర్చలు జరపాలనీ డిమాండ్ చేస్తూ ఈ సందర్భంగా సిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న. దంతాలపల్లి సబ్ డివిజన్ కార్యదర్శి చిర్ర యాకన్న, మాట్లాడుతూ. ఆపరేషన్ కగార్ పేరిట కొనసాగుతున్న మధ్య భారతంలో ఆదివాసి జాతి జననానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం హత్యాకాండ కొనసాగిస్తుందన్నారు. మావోయిస్టు పార్టీ నాయకులను బూటకపు ఎన్కౌంటర్ల పేరట హత్యలు చేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి మావోయిస్టు పార్టీ తో చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ ఈనెల 17న హైదరాబాదులో జరిగే మహాధర్న కార్యక్రమానికి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం



చేయాలని పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ దంతాలపల్లి సబ్ డివిజన్ నాయకులు. ఊడుగుల.అనిల్ వలపు.రాములు వెంకన్న లక్ష్మి నరేష్ రాజు నవ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ ట్రంప్‌ను చంపాలని చూస్తోంది

### నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు!

ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందన్న నెతన్యాహుఇరాన్ అణు కార్యక్రమానికి వ్యతిరేకంగా ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌నన్న ఇజ్రాయెల్ ప్రధానిగతంలో ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హత్యకు ఇజ్రాయెల్ ప్లాన్?ఆపరేషన్ రైజింగ్ లయన్‌ను అడ్డుకున్న ట్రంప్ అని కథనాలుఇజ్రాయెల్ -ఇరాన్ దాడుల మధ్య రద్దయిన అమెరికా–ఇరాన్ అణు చర్చలుఅమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను హతమార్చేందుకు ఇరాన్ ప్రయత్నిస్తోందని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సంచలన ఆరోపణలు చేశారు. ఈ వ్యాఖ్యలు ఇజ్రాయెల్, ఇరాన్, అమెరికా మధ్య ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్త వాతావరణాన్ని మరింత తీవ్రతరం చేశాయి. ఇరాన్ విషయంలో నెతన్యాహు మొదటినుంచీ కఠిన వైఖరి అవలంబిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న ఘర్షణలు, ఇరాన్ అణు కార్యక్రమంపై పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం మరింత ప్రాధాన్యతను సంతరించుకుంది .నెతన్యాహు ఇటీవల ఒక బహిరంగ కార్యక్రమంలో మాట్లాడుతూ... ఇరాన్ డొనాల్డ్ ట్రంప్‌ను చంపాలనుకుంటోంది అని అన్నారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని వ్యతిరేకించే ప్రయత్నాల్లో తాను ట్రంప్‌కు జూనియర్ పార్ట్‌నర్‌గా వ్యవహరించానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇరాన్ అణు కేంద్రాలపై ఇజ్రాయెల్ ఇటీవల దాడులు జరిపిన నేపథ్యంలో నెతన్యాహు ఈ ఆరోపణలు




చేశారు.పలు నివేదికల ప్రకారం ‘ఆపరేషన్ రైజింగ్ లయన్’ పేరుతో ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేపట్టిన చర్యల్లో భాగంగా ఆ దేశ కీలక నేత అయతొల్లా అలీ ఖమేనీని లక్ష్యంగా చేసుకోవాలని ఇజ్రాయెల్ భావించినట్లు తెలుస్తోంది. అయితే, ఈ ప్రతిపాదిత ఆపరేషన్‌ను అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అడ్డుకున్నారని సమాచారం. “ఇరాన్ ఇంకా ఏ అమెరికన్‌ను చంపలేదు కదా? అమెరికన్లపై ఇరాన్ ప్రత్యక్ష దాడికి పాల్పడితేనే అలాంటి తీవ్ర చర్యల గురించి ఆలోచించాలి” అని ట్రంప్ స్పష్టం చేసినట్లు కథనాలు వెలువడ్డాయి.అయితే, ట్రంప్‌తో జరిగిన సంభాషణల గురించి నిర్దిష్ట వివరాలను ధ్రువీకరించడానికి లేదా ఖండించడానికి నెతన్యాహు నిరాకరించారు. “జరగని సంభాషణల గురించి చాలా తప్పుడు వార్తలు వస్తుంటాయి. వాటిలోకి నేను వెళ్లాలనుకోవడం లేదు. మా దేశ రక్షణకు ఏది అవసరమో అది మేము చేస్తాం” అని ఆయన అన్నారు.ఇక, నెతన్యాహు చేసిన తాజా ఆరోపణలు మధ్యప్రాచ్యంలో నెలకొన్న అస్థిర పరిస్థితిని, ఈ వివాదం వ్యక్తిగత స్థాయికి చేరిన తీరును స్పష్టం చేస్తున్నాయి. మాజీ, ప్రస్తుత నాయకులు ఇప్పుడు మాటల యుద్ధానికే కాకుండా, బహుశా ప్రత్యక్ష దాడులకు కూడా లక్ష్యంగా మారే ప్రమాదం కనిపిస్తోంది.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101